# తెలంగాణకు ధీమా కేసీఆర్

### డిప్యూటీ మేయర్‌కు ఆశీస్సులు

తార్నాక డివిజన్ గోకుల్‌నగర్‌లోని శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో మహా చండీ హోమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డికి వేదపండితులు ఆశీర్వచనం అందజేశారు.

–ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 17

### శ్రీనివాసా సమాజ ఏవా ట్రస్ట్ ఆధ్వర్యంలో..

మాజీ సీఎం కేసీఆర్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి, శ్రీనివాసా సమాజ ఏవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయంలో చికిత్స పొందుతున్న ఇన్‌పేషెంట్ రోగులు, వారి సహాయకులకు అన్నదానం చేశారు. హుస్సేన్‌రెడ్డి సహకారంతో నిర్వహించిన ఈ అన్నదానంలో ట్రస్ట్ ప్రతినిధులు కృష్ణారెడ్డి, సత్యనారాయణ, విఠల్ రెడ్డి, సింగ శ్రీనివాస్, ఆర్సీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

–అమీర్‌పేట్, ఫిబ్రవరి 17

### శుభాకాంక్షలు

రాజ్యసభ సభ్యుడిగా ఎంపికైన అనిల్‌కుమార్ యాదవ్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ ఎం.శివకుమార్ లాల్ తదితరులు ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

– బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 17

### ఉచిత వైద్య శిబిరం

లయన్స్ ఇంటర్నేషనల్ 320-బి, టైటాన్స్ సంస్థ, కామధేనువు సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మూసాపేట లోని శ్రీ సత్యసాయి అనాథ శరణాలయంలో నిర్వహించిన వైద్య శిబిరంలో దాదాపు 250 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ శిబిరంలో వెంకటేష్, బాలమురళి కృష్ణ, మహేష్ ప్రసాద్ దుబే, బల్విందర్‌సింగ్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. –అమీర్‌పేట్, ఫిబ్రవరి 17

### జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యేలు, వక్తలు

విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలను పంపిణీ చేస్తున్న తుంగ బాలు

ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, పాల్గొన్న బీఆర్ఎస్వీ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 17: తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్,ఉపాధ్యక్షుడు తుంగ బాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలించి, దేశంలోనే అగ్రస్థానంలో నిలిపారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం తిరోగమనం వైపు పయనిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులు నాగేందర్‌రావు కొదాటి, అవినాశ్ ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధిపై ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. అదే విధంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు కడారి స్వామి, అవినాశ్, వేల్పుకొండ వెంకటేశ్, హరిబాబు, చటారి దశరథ్, రమేశ్‌గౌడ్, మిథున్, రామకృష్ణ బండారి వీరబాబు, కొంపల్లి నరేశ్, గుంటి ప్రభాకర్, శ్రీనునాయక్, మన్నె ప్రభాకర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

### సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 17: బీఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమ, ప్రసన్న లక్ష్మి , శైలజ లతో పాటు పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బొల్లారంలో...

తిరుమలగిరిలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేస్తున్న సీనియర్ నాయకులు కేబీ శంకర్ రావు



మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ శనివారం మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, కేక్ కట్ చేశారు.అనంతరం అన్నదానం నిర్వహించారు

### కంటోన్మెంట్ నియోజకవర్గంలో..

కంటోన్మెంట్, ఫిబ్రవరి 17: బీఆర్ఎస్ వ్యవస్థాపకుడు, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం కంటోన్మెంట్ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తాడ్‌బంద్ హనుమాన్ ఆలయంలో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్ ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా మూడో వార్డులోని కార్ఖానా మదర్ థెరిస్సా అనాథ ఆశ్రమంలో వృద్ధులకు వీల్‌చైర్‌లు, దుప్పట్లు, పండ్లతో పాటు విటమిన్ టాబ్లెట్‌లను అందజేశారు. దీంతో పాటు ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు వాహిని నగర్‌లో మొక్కలను నాటి మరో ముగ్గురికి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రవీణ్‌యాదవ్, విశ్వనాథ్, మల్లేష్, ప్రకాశ్, కృష్ణ, గోపీకృష్ణ, చరణ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కార్ఖానాలోని మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్

ఉస్మానియా క్యాంపస్ ఆవరణలో మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు తదితరులు

సెంటర్ పాయింట్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేస్తున్న బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్



పహాడి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి, పార్టీశ్రేణులు

### పహాడి హనుమాన్ ఆలయంలో..

అడ్డగుట్ట, ఫిబ్రవరి 17 : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ పార్టీశ్రేణులతో కలిసి తుకారాంగేట్‌లోని శ్రీ పహాడి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పార్టీశ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.

### కేసీఆర్ ఆయుష్షు కోసం..హోమం

ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆయుష్షు హోమం చేస్తున్న మాజీ మంత్రి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, ఫిబ్రవరి 17: తెలంగాణ ఉద్యమ సారథి మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను సనత్‌నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో శనివారం సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో కేసీఆర్‌కు ఆయుష్షు హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, దేవాలయం ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

బేగంపేట్ పరిధిలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

### సొంత నిధులతో.. కుట్టు మిషన్లు పంపిణీ

మాజీ సీఎం , బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ జన్మదిన వేడుకలను బేగంపేట్‌లో ఘనంగా నిర్వహించారు. బేగంపేట్‌లోని మయూరిమార్గ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే సొంత నిధులతో 40 మంది మహిళలకు కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి,బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సురేష్‌యాదవ్, సీనియర్ నాయకులు, శ్రీహరి, తాళ్ల రాజయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి నరేష్, సుధాకర్, శ్రీనివాస్, సీ సత్యనారాయణ పాల్గొన్నారు.

బోయిగూడలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, కేక్ కట్ చేసిన బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, కార్యకర్తలు



బన్సీలాల్‌పేట్‌లోని దివ్యాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ హేమలత లక్ష్మీపతి

## 20 నుంచి.. ప్రత్యేక పూజలు

దేవాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ఉత్సవాల వివరాలను వెల్లడిస్తున్న ఈవో

బేగంపేట్, ఫిబ్రవరి 17: ఈ నెల 20 నుంచి 24 వరకు సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో కోటి పసుపు కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి తెలిపారు. శనివారం దేవాలయం ఆవరణలో ఆయన పాలక మండలి సభ్యులతో కలిసి కోటి కుంకుమార్చన పూజల వివరాలను వెల్లడించారు. 20న అమ్మవారికి కూరగాయల అలంకరణ, 21న డ్రైఫ్రూట్స్, 22న 108 చీరలతో, 23న గాజులు, 24న అన్ని రకాల స్వీట్స్‌తో అలంకరణలు ఉంటాయని తెలిపారు.

## క్రిస్టియన్లపై దాడులు అరికట్టాలి

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 17: ఆల్ ఇండియా క్యాథలిక్ యూనియన్ వర్కింగ్ కమిటీ సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. తార్నాకలోని సత్యోదయం రిట్రీట్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా యూనియన్ జాతీయ అధ్యక్షుడు ఇలియాజ్ ఆర్ వాజ్, ఉపాధ్యక్షుడు ఎ. చెన్నప్పన్, సెక్రెటరీ జనరల్ రాఫెల్ డిసొజా, ఆర్చ్‌డయాసీ ఆఫ్ హైదరాబాద్ చాన్సలర్, ప్రొక్యూరేటర్ రెవరెండ్ పాదర్ ఇమ్మాన్యుయల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కొంత కాలంగా క్రిస్టియన్లపై దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలలో వివిధ అంశాలను చర్చించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మెల్విన్ బెనెడిక్ట్, కార్యదర్శి జేమ్స్ సిల్వస్టర్, సభ్యుడు ఫేబియన్ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టు ఫోరం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా శివకుమార్

అడ్డగుట్ట, ఫిబ్రవరి 17 : దళిత జర్నలిస్టు ఫోరం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా డి. శివకుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులుగా బాబు రావులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మెట్టుగూడలో గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశంలో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ ప్రకటించారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు జాన్ మాట్లాడుతూ... ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా దళిత జర్నలిస్టుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు జగత్ ప్రకాశ్, బండారు రాజు, స్వామి, కృష్ణ, ఎల్లేష్, మూర్తి, శ్రీశైలం, ఆనంద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఏసీపీకి శుభాకాంక్షలు

ఎస్ఆర్‌నగర్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణకు శనివారం అమీర్‌పేట్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ఆర్‌నగర్ ఏసీపీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు నవీన్, దుర్గా ప్రసాద్, సనత్‌నగర్ డివిజన్ ఇన్‌చార్జి బెంజమిన్, నూతన ఏసీపీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

–అమీర్‌పేట్, ఫిబ్రవరి 17

### 'పద్మశ్రీ' సమ్మయ్యకు సన్మానం

'పద్మశ్రీ' అవార్డు అందుకున్న చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యను శనివారం పద్మారావునగర్‌లోని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావనీలు ఘనంగా సన్మానించి, మెమెంటో, పారితోషికం అందజేసి అభినందనలు తెలిపారు.

–బన్సీలాలపేట్, ఫిబ్రవరి 17

# సంక్షేమ పథకాలు కొనసాగించాలి

### చెక్కుల పంపిణీలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్,ఫిబ్రవరి 17 : కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజల అవసరాలను గుర్తించి షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేదలను ఆదుకున్నదని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 89 మందికి రూ. 72 లక్షలు విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి సంబంధించిన అన్ని హామీలను అమలు చేయాలని సూచించారు. సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మారేడ్‌పల్లి తహసీల్దార్ పద్మ సుందరి, ముషీరాబాద్ తహసీల్దార్ వెంకటలక్ష్మి, కార్పొరేటర్లు హేమ, శైలజ, ప్రసన్న లక్ష్మి ,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, కార్పొరేటర్లు తదితరులు

### ప్రభుత్వ పాఠశాలలో..

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని రెండో వార్డులోని సీబీఎన్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ కేక్ కట్ చేశారు.

– కంటోన్మెంట్, ఫిబ్రవరి 17

కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు, కంటోన్మెంట్ సీనియర్ నాయకులు అల్లాడి గౌరీశంకర్ తో పాటు పలువురు నాయకులు శనివారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి బొకేను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందికంటి రవి, బాబు రావు, శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. – మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 17

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 17: అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెంది రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...భూదేవి నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో మధ్యాహ్నం ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి జేబులో దొరికిన గుర్తింపు కార్డు ఆధారంగా మృతుడి పేరు దూసరి సంతోష్ కుమార్ (47) శివానగర్ మేడ్చల్ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT SECUNDERABAD

OS No. 90 of 2024

Sri Kallakanti Ram Krishna & others ...Plaintiff

AND

1.The Mandal Reveane Officer, office of the mandal Revenue office Marredpally Mandal, Maredpally secunderabad.

2.All Concerned. ...Defendants

To,
All Concern

Please take notice that the about named plaintiffs have filed suit for declaration to declare the plaintiffs as legal heirs of deceased Sri. kallakanti Narsimlu against the defendants. The suit is posted on 14-03-2024 for your appearance. you are therefore requested to be present before the above mentioned court on 14-03-2024 at 10-30 A.M in person or through an Advocate. Failing which you will be set Exparte and suit will be proceeded against you in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/- K.B. VISHWANATHAM
Advocate,
Office:11-1-432, Flat No. 8, Shantiniketan Apts., Mylarradda, Secunderabad